111) మోహన

ప॥ ఎంత బత్తో నీ మీద నీ రమణుడు। చెంత నుండి ఇయ్యగదే చేతికి బాగాలు॥

చ॥ పయ్యెద కొంగు వట్టి పతి నీతో బెనగీని। ఇయ్యకొని రాగదవే ఇంటికి నేడు।
చెయ్యార నప్పటి నీ చెక్కు నొక్కి వేడుకొనీ। వుయ్యాల మంచముపై గూచుండ గదె సరుస॥

చ॥ నెట్టుకొన గాగలించి నిన్ను నొడ బరిచీని। అట్టెకానిమ్మని గదె అతని తోను।
వొట్టుకొని పాదము నీ వొడి మీద జాచీని। గుట్టుతో నానతిచ్చి నూకొన గదె మాట॥

చ॥ చెలరేగి మంతనాన శ్రీవేంకటేశు డెనసె। అలమేలు మంగవు నీ వలమ గదె।
పలు మారు నవ్వుతాను బాసికము గట్టీని। చలమెల్లా నీడేరె చల్లగదె సేస॥